HICON SERIES

CLASS 3 TERM-1

# తెలుగు భారతి

## LESSON 1

# దేశభక్తి






CLICK HERE TO ACTIVATE

LESSON

# 1. దేశభక్తి

- రాయప్రోలు సుబ్బారావు



ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము ॥ ఏ దేశమేగినా ॥

ఏ పూర్వపుణ్యమో ఏ యోగబలమో
జనియించి నాడవీ స్వర్గఖండమున
ఏ మంచి పూవులన్ పూజించినావో
నిను మోసె ఈ తల్లి కనక గర్భమున ॥ ఏ దేశమేగినా ॥

లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేదురా మనవంటి పౌరులింకెందు
సూర్యుని వెలుతురుల్ సోకునందాక
ఓడల జెండాలు ఆడునందాక ॥ ఏ దేశమేగినా ॥



# అభ్యాసము

## I. అర్థాలు :

కాలిడినా = చేరినా, ప్రవేశించినా

పీఠము = అధికార హోదా

గౌరవము = మర్యాద

పూర్వపుణ్యము = ముందు చేసిన మంచివల్ల కలిగిన ప్రయోజనం

యోగబలము = తపస్సు వలన కలిగిన శక్తి

స్వర్గము = దేవలోకం

ఖండము = భాగం

కనకము = బంగారము

సూర్యుని వెలుతురుల్ = సూర్యుని కిరణాలు

సోకు = ప్రసరించు

అందాక = అంతవరకు

## II. భావం :

1. ఎక్కడికి వెళ్ళినా, ఎంతటి అధికారాన్ని పొందినా, మాతృభూమి అయిన భారతదేశాన్ని పొగడుతూ, భారతజాతి గౌరవాన్ని నిలపాలి.

2. పూర్వజన్మ సుకృతం చేత, యోగబలం వల్ల భారతదేశమనే స్వర్గఖండంలో పుట్టాము. భారతమాత తన బంగారు కడుపులో మనలను మోస్తుంది.

3. అందుకే ఈ భారతదేశాన్ని, భారతీయులను ఓడలపై జెండాలు ఎగురుతున్నంత వరకు, సూర్యుని వెలుతురు ప్రసరిస్తున్నంత వరకు పొగడుతూ భారతీయునిగా సగర్వంగా జీవించు.

## III. వ్యతిరేకపదాలు :

గౌరవము × అగౌరవము

పుణ్యము × పాపము

స్వర్గం × నరకం

మంచి × చెడు

జనియించు × మరణించు

## IV. ఏకవచనం – బహువచనం

ఓడ – ఓడలు

జెండా – జెండాలు

దేశం – దేశాలు

గర్భం – గర్భాలు

## V. క్రింది ఖాళీలను పూరించండి.

1. పొగడరా నీ ____________________ భూమి భారతిని
2. ఏ మంచి ____________________ పూజించినావో
3. నిను మోసె ఈ తల్లి ____________________ గర్భమున
4. సూర్యుని ____________________ సోకునందాక
5. లేదురా ఇటువంటి ____________________ యెందు

## VI. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. ఏ దేశం వెళ్ళినా ఏం చెయ్యాలి ?
2. భారతదేశంలో జన్మించడానికి కారణంగా కవి ఏం చెప్పాడు ?
3. సూర్యుని వెలుతురు సోకునంతదాక ఉండేవి ఏవి ?

## VII. క్రింది గళ్లలో కొన్ని పూలు, పండ్లు దాగి ఉన్నాయి. వాటిని గుర్తించి వ్రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| చా | బ | త్తా | యి | | |
| క | మం | ద్రా | జా | మ | ప |
| మ | దా | తి | క్ష | ల్లె | న |
| ల | రం | | లి | ల్లీ | స |

| పండ్లు | పూలు |
|---|---|
| | |